# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 24 జనవరి 2023


## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

**- స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్**



కడప క్రైం, జనవరి 23, ప్రభాతవార్త:

జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందనకార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి శేఖర్



పుల్లంపేట, జనవరి 23 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పుల్లంపేట మండల వైద్యాధికారి శేఖర్ అన్నారు. మండల పరిధిలో సోమవారం ఆర్.ఉప్పరపల్లె గ్రామం నందు ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన పర్యవేక్షణలో నిర్వహించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, వైరస్ జ్వరాలు లక్షణాలు నివారణ మార్గాల గురించి ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాధి మూలాలు గుర్తించడంలో భాగంగా పురుగుల సర్వే చేసి నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో అబేటు క్రిమినాశిని పిచికారి చేయడం, దోమలు కుట్టకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రిపూట దోమతెరలు వాడాలని పేర్కొన్నారు. వారంలో ప్రతి శుక్రవారం డ్రైడే, ఫ్రైడే నియమాలు పాటించాలని ఆయన కోరారు. క్యాంపులో 60 మందిని పరిశీలించగా అనుమానిత జ్వరం సోకినవారిని గుర్తించి 32 మందికి రక్తపూతలు సేకరించి 25 ఆర్ఒ కిట్ద్వారా నిర్ధారణ పరీక్షలు జరిపి చికిత్స విధానాలను ప్రారంభించడం జరిగిందన్నారు. సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన శిబిరంలో కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్చంద్ర, సిహెచ్ఒ రాజా, స్థానిక పిహెచ్ఎన్ హరోహరమ్మ, నాగజ్యోతి, ఎఎన్ఎం సరస్వతి, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్ శివగౌరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ లక్ష్యాన్ని నిర్ధిష్ట ప్రణాళికతో పురోగతి సాధించాలి

**పెండింగ్లో ఉన్న జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనులను వేగవంతం చేయండి**

**అధికారులకు కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాలు**





కడప, జనవరి 23 ప్రభాతవార్త :

జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని.. కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సభాభవన్ నుండి.. జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ, ట్రైనీ కలెక్టర్ రహుల్ మీనా, హౌసింగ్ పి.డి. కృష్ణయ్యల,ఇంచార్జి డిఆర్వో రామ్మోహన్ తో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి,మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటీఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్ తో పాటు.. అభివృద్ధి పనులు పురోగతి, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, అధికారులతో కలెక్టర్ వి.విజయ రామరాజు.. నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలన్నారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా.. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని.. ఆదేశించారు. జగన్నన గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను ఆధికమించాలని అన్నారు. అధికారులు సమావేశానికి వచ్చేముందు సమగ్ర నివేధికాలతో అవగాహన కలిగి అడిగిన ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానం చెప్పాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇంపార్టెన్స్ ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని పనిచేయాలని పేర్కొన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపాలని అన్నారు. అధికారులు చేసిన పనిని ఆన్ లైన్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రాధాన్యత భావన నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్ డి ఓ లు ధర్మ చంద్రా రెడ్డి,వెంకట రమణ, శ్రీనివాసులు, వెంకటేష్, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన సిఎం జగన్**

**-రాయచోటి పలు ప్రాంతాలలో డా.వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభించిన కలెక్టర్ ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి**





రాయచోటి.జనవరి23 ప్రభాతవార్త

పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే జగన్ ప్రభుత్వ ధ్యేమని వైఎస్సార్సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అద్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోసయ్యద్ యూసుఫ్ షా ఖాద్రి దర్గాలో 1.06 కోట్ల నిధులతో అత్యాధునికంగా నిర్మించిన వైఎసా ్సర్ పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. అలాగే పట్టణంలోని కొత్తపేట రామాపురం, తిరుపతి నాయుడు కాలనీలలో వేరు వేరుగా జరిగిన వైఎసా ్సర్ పట్టణ ప్రాధమిక ఆరోగ్య కే ద్రాల ప్రారంభ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ గిరీషాతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి పాల్గొన్నారు. వేద పండితులు పూజలు, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్దనలు మద్య ప్రారంభ కార్యక్రమాలు జరిగాయి. సయ్యద్ యూసుఫ్ షా ఖాద్రి దర్గాలో ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్రెడ్డి మాట్లాడుతూ పట్టణాల్లో ప్రాధమిక ఆరోగ్య వ్యస్థను పటిష్ట పరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాయచోటి పట్టణంలో 4 డా.వైఎస్సార్ అర్బన్ క్లీనిక్లు మంజూరు అయ్యాయని మొన్న ఒకటి, నేడు మూడు ప్రారంభించడం జరిగిందన్నారు. పేదవానికి ఉచిత కార్పోరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్య శ్రీ మరింత పటిష్టం చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్గా నిలుస్తుందన్నారు. కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తోందన్నారు. కార్పొరేట్కు ధీటుగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలును నిర్మించడం జరుగుతోందన్నారు. వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తపల్లి వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ గిరీషాతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి మొక్కలు నాటారు.

**ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి, కలెక్టర్ గిరీషా పిఎస్ :**

రాయచోటి పురపాలక సంఘం పరిధిలోని తిరుపతి నాయుడు కాలనీలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను వైఎస్సార్సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అద్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి, జిల్ల కలెక్టర్ గిరీషాలు పరిశిలించారు. అలాగే కొత్తపేట రామాపురం నందు 1.65 లక్షల నిధులతో నిర్మితమవుతున్న కొత్తపేట రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులు మౌళిక వసతులు నిర్మాణాలను ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్బాష, డిఎంఅండ్ హెచ్వో కొండయ్య, మున్సిపల్ కమీషనర్ రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మదనపల్లి నియోజవర్గ పరిశీలకులు హబీబుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**ఇఫ్తీయర్ షావల్లి మియా షావల్లి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష**



కడప, జనవరి 23 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో.. రాష్ట్రం సుభిక్షంగా.. ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ఆకాంక్షించారు. ఆదివారం రాత్రి నగరంలోని బెల్లంమండి వీధిలోని ఇఫ్తీయర్ షావల్లి, మియా షావల్లి దర్గా ఉరుసు మహోత్సవానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా హాజరై.. దర్గాలో పూల చద్దార్ సమర్పించి ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ.. ఈ ఉరుసు పుణ్యకార్యంలో భాగస్వామ్యం అవ్వడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సంతృప్త స్థాయిలో అందుతున్నాయంటే.. ఆ అల్లాహ్ దయ ఆయనపై ఎల్లవేళలా ఉన్నాయన్నాయనే విశ్వాసాన్ని వెలిబుచ్చారు. దేశంలో ఇతర రాష్ట్రాలు సైతం.. ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శంగా తీసుకునే స్థాయిలో రాష్ట్ర పాలన జరుగుతోందని... ఎప్పటికీ జగన్ మోహన్ రెడ్డే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రఫీ, పవర్ అల్తాఫ్, చాక్లెట్ గౌస్, దర్గా కమిటీ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించండి

**- జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ప్రారంభం**

**- హెల్మెట్ లేని కేసులు 217, సీట్ బెల్ట్ ధరించని వారిపై 25 కేసులు**

**- ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**



కడప క్రైం, జనవరి 21, ప్రభాతవార్త:

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టామని ఎస్పీ తెలిపారు. సోమవారం పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలని తెలిపారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఓవర్ లోడింగ్తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతో పాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ పరిధిలో రహదారి భద్రతా వారోత్సవాల నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్లో భాగంగా నిబందనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం కేసులు 242 నమోదు చేశారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 217 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, ఇతర వాహనాల చోదకులు 25 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

## న్యూ మాడ్యూల్ సర్వీసెస్ క్యాంప్ : సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత





కడప లీగల్, జనవరి 23, ప్రభాతవార్త:

చింతకొమ్మదిన్నె మండలం ఆశా నిలయం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారు ప్రవేశపెట్టిన నల్సా పథకమైన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 మరియు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా వారి విభిన్న ప్రతిభా వంతుల పిల్లల కోసం న్యాయ సేవా పథకం 2021 లను వివరించడం జరిగింది. నల్సా వారి బాలల సంరక్షణ కొరకు స్నేహ పూర్వక న్యాయ సేవల పథకం 2015 18 సంవత్సరాల లోపు బాలలందరికీ సెక్షన్ 12(1) (సి) న్యాయ సేవాధికార సంస్థ చట్టం ప్రకారం ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభా వంతులైన పిల్లలకు పాఠశాలలో సులభతరమైన అంశాలపై పిల్లలకు పాఠశాలలో సులభతరమైన అంశాలపై శిక్షణ పోటీలు నిర్వహించాల్సి ఉంటుందని వకృత్వపు పోటీలు వంటి వాటిని నిర్వహించాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులైన పిల్లల ప్రత్యేక అవసరాలు గుర్తించి సంబంధిత ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని వీరి హక్కులను పరిరక్షించడంలో అందరికీ అవగాహన కలిగించేలా చైతన్యవంతమైన సమావేశాలు నిర్వహించాలన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖలకు నల్సా అమలు చేస్తున్న ఈ పథకం గురించి సమగ్ర సమాచారం, నిబంధనలు పంపించామని ఆమె తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు చైల్డ్ డిపార్ట్మెంట్ వారు, విభిన్న ప్రతిభా వంతులకు సంబంధించిన డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ను విభిన్న ప్రతిభావంతులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, అధికారులు తదితరులు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, విభిన్న ప్రతిభా వంతులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

**ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు : హోమ గుండ ప్రవేశం చేసిన ఆర్యవైశ్యులు**


IVలో









## దుమ్ము కాలుష్యం భరించలేకున్నాం

**- వాహనాల రాకపోకలతో ఇళ్లలోకి చొరబడుతున్న పొగ కాలుష్యం**



లక్కిరెడ్డిపల్లె, జనవరి 23, ప్రభాతవార్త:

రాయచోటి-కోవెలకుంట జాతీయ రహదారి పనులు ప్రారంభించి ఏడాది కావస్తోంది. అయితే రాయచోటి-వేంపల్లె జాతీయ రహదారిపై రోడ్డు ఇరుపక్కల పూర్తిగా గుంతలు. అలాగే ఒక చోట కంకర వేసి వదిలేశారు. దీంతో కొంత కాలంగా పనులు ఆగిపోయాయి. ఈ మధ్య కాలంలో ఈ రోడ్డు పనులు చేసే కాంట్రాక్టర్ మరణించాడని పనులు ఆగిపోయాయని తెలిసింది. అయితే రోడ్డు ఇరుపక్కల ఉన్న పల్లెలు మాత్రం వాహన రాకపోకలతో దుమ్మూ, దూళి, పొగ కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారు. ఊరు సమీపం ఉన్న కాలనీలు, కోనంపేట రోడ్లు కాలుష్యం పొగ, మట్టి, దుమ్ముతూ ఇళ్లలో చొరబడి చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. చిన్నపిల్లలు అనారోగ్యం బారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. నిత్యం రాయచోటి, వేంపల్లె రహదారిపై 24 గంటలు ఈ రోడ్డు మార్గాల్లో వెళ్లే వాహనాలకు దుమ్ముతో అస్వస్తతకు గురై ఆసుపత్రుల పాలవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లెలు సమీపంలో ఉన్న రోడ్డును తొందరలో పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## లోకేష్‌బాబు పాదయాత్రతో వైఎస్సార్‌సిపి నాయకులు భయంతో అడ్డంకులు సృష్టిస్తున్నారు

**-మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి**



రాయచోటి.జనవరి23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఈనెల 27వ తేదీన పాదయాత్ర చేపట్టేందుకు సిద్ధమవుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక కారణాల పేరుతో లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు కొత్త కొత్త ప్రశ్నలు వేసి అడ్డంకులు సృష్టిస్తున్నారని ప్రయత్నించడం సిగ్గుచేటు అని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం రాయచోటి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో డిజీపి స్థానంలో ఉన్న వ్యక్తి సిగ్గుతో తలదించుకోవాలన్నారు. ఈ మద్యకాలంలో రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తున్నప్పటికి ఆయనకు లేని నిబందనలు కేవలం లోకేష్‌బాబుకు ఎందుకని ప్రశ్నించారు. లోకేష్‌బాబు పాదయాత్రకు ఇటువంటి అడ్డంకులు సృష్టించకుండా స్వేచ్ఛనిచ్చి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాయచోటి పట్టణం 8వ వార్డులో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్ర అభివృద్ధి ప్రజల అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని పాలన సాగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క చాన్స్ ఒక అవకాశం అని ప్రజల నెత్తిన బస్మాసురుని చేయి పెట్టారన్నారు. ఇలా ఈ కార్యక్రమం చేయడం వలన ప్రజల కష్టాలు తనకు తెలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, పట్టణ అద్యక్షులు బోనమల ఖాదర్‌వలి, రూరల్ అద్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, వన్నిస్సార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ ఎస్‌కె హుస్సేన్, పట్టణ మైనార్టీ అద్యక్షులు అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 23



ప్రభాతవార్త :

స్థానిక జిల్లా కోర్టు ఎదురుగా రేనాటి సూర్య చంద్రుల సేవా సంఘం ఏర్పాటుచేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ కాంస్య విగ్రహం వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా రేనాటి సూర్య చంద్రుల సేవా సంఘం మరియు నేతాజీ సోషల్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు ఘనంగా నివాళులు అర్పించారు. రేనాటి సూర్యచంద్ర సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైపీ స్వరూప్ కుమార్ రెడ్డి,ఉపాధ్యక్షులు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు టంగుటూరు మారుతి ప్రసాద్ సమన్వయకర్తలు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, కోశాధికారి కోట ఓబులరెడ్డి,నేతాజీ సోషల్ క్లబ్ ప్రతినిధి భాస్కర్ రావులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కాంస్య విగ్రహానికి పూలమాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రేనాటి సూర్యచంద్రుల సంఘం ప్రతినిధులు శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ముడిమేల కొండారెడ్డి, పద్మ వీరన్న, ఎడవల్లి రమణయ్య, నంద్యాల వెంకట శివారెడ్డి, గురు మోహన్ రెడ్డి, కమ్మరి మల్లికార్జున, ఎం. విష్ణు నారాయణ, నేతాజీ సోషల్ క్లబ్ ప్రతినిధులు చిట్టిబాబు జీఎల్ఎస్వి శివప్రసాద్, జమాల్ రెడ్డి, అంకాల కొండయ్య, డి రామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, విజయసారథి, మురికూటి సూర్యనారాయణ రెడ్డి, శ్రీయపురెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ముద్దనూరు, జనవరి 23



ప్రభాతవార్త :

వివిధ రకాల జబ్బులతో ఆసుపత్రిలో వైద్యం పొందిన వారికి, వైద్యం ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను ముద్దనూరు మాజీ మండల అధ్యక్షుడు కేవీ మునిరాజు రెడ్డి ఇక్కడి లబ్ధిదారులకు అందించారు. ముద్దనూరు, ఉప్పలూరు, చిన్నదిద్యాల గ్రామాలకు సంబంధించిన ముగ్గురు లబ్ధిదారులకు మొత్తం నాలుగు లక్షల ఇరవై వేల రూపాయల చెక్కులను అందించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జబ్బులతో బాధపడే పేదలపై స్పందించి ఈ సహాయాన్ని అందించడంపై హర్షం వ్యక్తం చేశారు.జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సహకారం పై హర్షణ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఖదీర్ భాష, తోపాటు పలు ప్రముఖులు పుల్లయ్య, మదన్మోహన్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, బాల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రొద్దుటూరు, జనవరి 23



ప్రభాతవార్త :

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ యువ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈనెల 27న యువ గళం పేరుతో నారా లోకేష్ చేపట్టబోయే పాదయాత్రలో పాల్గొని దిగ్విజయం చేస్తామని ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 25న నారా లోకేష్ కడపకు చేరుకుని పెద్ద దర్గా సెయింట్ క్యాథలిక్ చర్చ్ లను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు కడపకు చేరుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు, జనవరి 23



ప్రభాతవార్త :

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తెదేపా రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సి.గురప్ప యాదవ్ అధ్వర్యంలో యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి, మరియు తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్, తెదేపా జిల్లా కార్యదర్శి సి.సిద్దయ్య లు పట్టణంలోని లక్ష్మీనరసింహ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలు వేడుకలు జరుపుకున్నారు. గురప్ప,శివరామ్, సిద్దయ్యలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి, అక్రమార్కుల, రాక్షస పరిపాలన గద్దె దించడమే సంకల్పంగా 400ల రోజులు 4వేల కిలోమీటర్లు కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు యువగళం పాదయాత్ర చేపడుతున్నారన్నారు. ఈ మహా యజ్ఞ కార్యక్రమానికి ఎటువంటి అశుభాలు జరగకుండా పంచభూతాలు సహకరించాలని శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాకి తిరుపతమ్మ, నందమూరి టౌన్ అధ్యక్షులు షరీఫ్, మైనారిటీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అల్తాఫ్, తెలుగుయువత కార్యదర్శి కూనపులి రామునాయుడు, టీఎన్ఎస్ఎఫ్ చైతన్య, పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎర్రకోటని తలపించేలా జాతీయ జెండా ఏర్పాటు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 23 ప్రభాతవార్త :



భారతీయులకు వున్న ఏకైక అతిపెద్ద ఆస్తి ఈ జాతీయ జెండా అని, ఈనెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను పట్టణంలోని శివాలయం సర్కిల్‌లో ప్రతిష్టించనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. దాదాపు 15 లక్షల మున్సిపల్ నిధుల వ్యయంతో ప్రొద్దుటూరు నడిబొడ్డున ఉన్న శివాలయం సర్కిల్లో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఈ జెండాను ప్రొద్దుటూరు పుర ప్రజల నడుమ ప్రతిష్టించునున్నట్లు పేర్కొన్నారు.

**పోల్స్ లైటింగ్ ఏర్పాటుతో పట్టణానికి విద్యుత్ శోభ**

ప్రొద్దుటూరు పట్టణంలోని వన్ టౌన్ నుండి గాంధీ రోడ్డు మీదగా విజయకుమార్ థియేటర్ సర్కిల్ వరకు, విజయ్ కుమార్ సర్కిల్ నుండి బొల్లవరం, రాజీవ్ సర్కిల్ వరకు, రాజీవ్ సర్కిల్ నుండి కొర్రపాడు రోడ్డు మరియు శివాలయం సర్కిల్ వరకు, శివాలయం సర్కిల్ నుండి మైదుకూరు రోడ్డు చివరి వరకు దాదాపు 250 నుండి 300 పోల్స్ కు లైటింగ్ ఏర్పాటుచేసి పట్టణానికి విద్యుత్ వెలుగులు నింపుతున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు తెలిపారు. పట్టణంలో విద్యుత్ కాంతులు వెదజల్లాలన్న ప్రతిపాదన తీసుకువచ్చిన మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవికి, వైస్ చైర్మన్ బంగారు రెడ్డికి కౌన్సిలర్లకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన మేఐహెల్ప్‌యు ఫౌండేషన్

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త :



స్థానిక బోల్లవరం నందు నివసిస్తున్న ఉప్పాల ప్రతుషా(27) అనే మహిళ గత కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగా లేకపోవడంతో 21వ తేదీన మరణించగా ఆమెకి బంధువులు ఎవరు లేకపోవడంతో అక్కడ ప్రజలు మేఐహెల్ప్యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ప్రొద్దుటూరులోని హిందూ స్మశాన వాటికలో సంప్రదాయ ప్రకారం అంతక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,శివసాయినాథ్,పోలీస్ కానిస్టేబుల్ భాస్కర్, భార్గవ్ సాయి,శుభాన్, సుబ్బయ్య,తిరుపల్ పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రను ఆపాలని చూస్తే బీసీల సత్తా చూపిస్తాం

### తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధ నల్లబోతుల నాగరాజు

ప్రొద్దుటూరు, జనవరి 23 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తే బీసీల సత్తా చూపిస్తామని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మండిపడ్డారు. సోమవారం నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం బీసీలపై వ్యవహరిస్తున్న చర్యలకు ఘాటుగా స్పందించారు వైసీపీ ప్రభుత్వంలో 56 బీసీ కుల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రెండేళ్లు పూర్తయిన ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయక తిరిగి అదే పాలకమండలి పదవి కాలాన్ని పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయంతో ఏ ఒక్క బీసీకి ఉపయోగ లేదని విమర్శించారు గత టిడిపి పాలనలో బీసీలకు సబ్ ప్లాన్లు తీసుకొచ్చి 34 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బిసి ఫెడరేషన్‌ల ద్వారా 7:30 లక్షల మందికి వ్యక్తిగత రుణాలు ఆదరణ పథకం కింద నాలుగున్నర లక్షల మందికి చేతివృత్తులకు సంబంధించి పరికరాలు అందజేశామని గుర్తు చేశారు ఇవే కాకుండా విదేశీ విద్య పెళ్లి కానుక బీసీ భవనాలు ఉన్నత విద్యా శిక్షణ బిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసి బిసి సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు వైకాపా అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ పథకాలన్నిటిని తుంగలో తొక్కిందని విమర్శించారు. నవరత్నాల పేరుతో నిధులను మళ్లించి బీసీల వెన్ను విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు టిడిపి యువ నాయకులు నారా లోకేష్ ఈనెల 27న చేపట్టబోయే పాదయాత్ర రాష్ట్రంలో ఉన్న బీసీలు స్వాగతం పలుకుతూ ప్రభంజనం సృష్టిస్తారన్న భయంతో పాదయాత్ర అడ్డుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు వైయస్ జగన్ ప్రజాసంకల్ప యాత్రను అనుమతినిచ్చి పోలీసు రక్షణ కల్పించినది టిడిపి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. యువగలం పేరుతో చేస్తున్న నారా లోకేష్ పాదయాత్రను నిబంధనల పేరుతో అడ్డుకోవడం సరికాదన్నారు ఎన్ని నిబంధనలు పెట్టినా పాదయాత్ర జరిగి తీరుతుందని ఆపే శక్తి ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు.

# ఎన్నికల్లో గెలుపు ఓటములు నిర్ణయించేది ప్రజలే

### ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగరవేస్తాం

### టిడిపి ఇన్‌చార్జి జి.వి. ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 23



ప్రభాతవార్త :

ప్రతి ఎన్నికలలో గెలుపోటంలో నిర్ణయించేది ప్రజలని ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపిని అడ్డుకోవడం ఎవరి తరం కాదని 2024 ఎన్నికలలో టిడిపి జెండా ఎగరవేసేందుకు ప్రజాక్షేత్రంలో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం లో తన ఊపిరి ఉన్నంతవరకు టిడిపి జెండా ఎగరనివ్వనని భూస్థాపితం చేస్తానన్న ఎమ్మెల్యే రాచమల్లు వ్యాఖ్యలపై సోమవారం ఆయన ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార దాహం, అహం, గర్వం, డబ్బు తలకెక్కినప్పుడే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని చురకలు అంటించారు. ఏ మనిషికైనా అహం గర్వం తలకెక్కితే స్మశానం వైపు చూడాలన్న పెద్దల మాటలను ఆయన గుర్తు చేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 25వేల మంది టిడిపి సైన్యం ఇప్పటికే ఉందన్నారు. సొంత వైసిపి పార్టీలోని ప్రజాప్రతినిధులకే విలువివ్వని ఎమ్మెల్యే తమ పార్టీపై వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. గతంలో ఎమ్మెల్యే రాచమల్లు టిడిపిలో చేరిన సంగతిని గుర్తు చేశారు. అలాంటి టిడిపి పార్టీని నియోజకవర్గంలో భూస్థాపితం చేసే శక్తి ఎమ్మెల్యే కు లేదన్నారు. రాచమల్లు కుటుంబ సభ్యుల కబంధహస్తాల నుండి ప్రొద్దుటూరు ప్రజలను కాపాడుకుని శాంతి ప్రొద్దుటూరుగా స్థాపించు కునేందుకు కృషి చేస్తానని తెలిపారు 2024 ఎన్నికలలో ప్రజాక్షేత్రంలో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రొద్దుటూరు ప్రజలు చిత్తుగా ఓడించి మాజీ ఎమ్మెల్యేగా పిలిపించుకునే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. త్వరలోనే ఎమ్మెల్యే చెప్పిన అబద్ధాలను వీడియోల రూపంలో ఎండగడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని తహసీల్దారుకు వినతిపత్రం

ముద్దనూరు, జనవరి 23



ప్రభాతవార్త :

తమ డిమాండ్ల పరిష్కారానికై తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ముద్దనూరు తాసిల్దార్ వెంకటేశ్వర్లుకు ఇక్కడి ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు.ఏపీలోని కులాల గణాంకాల ప్రకారం 50 నుంచి 80% వరకు రిజర్వేషన్ పెంచాలని, 41 సిఆర్పి చట్టాన్ని రద్దు చేయాలని, అర్హులైన పేద మహిళలకు మూడు ఎకరాల భూమిని ప్రభుత్వం పంపిణీ చేయాలని, ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలకు 10 లక్షల రూపాయల ఉచిత భీమా ఇవ్వాలన్న తదితర డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి పుల్లయ్య,మండల అధ్యక్షుడు బాల ఓబయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఏపీ ఎమ్మార్పిఎస్ నాయకులు వెంకటేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

బి. కొత్తకోట, జనవరి 23



ప్రభాతవార్త :

జనవరిస్వాతంత్ర్య సమర యోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ ప్రాంగణంలో సుభాష్ చంద్ర బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కు నివాళులర్పించారు. వాకర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ బోస్ గొప్ప సమరయోధుడు అని కొనియాడారు. గాంధీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మిపోరాటం సాగిస్తుంటే సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చునని నమ్మి ఆచరణలో పెట్టిన మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యన్. కృష్ణారెడ్డి, సాంబశివయ్య, ప్రసాద్, రాజశేఖర్, శంకర్ నారాయణ, బదిరీనాథ్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బట్రాజు కులాన్ని కించపరచడం తగదు

ప్రొద్దుటూరు అర్బన్,



జనవరి 23 ప్రభాతవార్త :

భట్రాజు కులస్థులము మా వృతి విద్యనూ బోధించుట పూర్వ కాలము నుండి ఉన్నదని ఆర్యాభట్టు, నన్నయ్య భట్టు, రామరాజు భూషణుడు, పుట్టపర్తి సత్యసాయిబాబా, బండ్లమంబ మొదలగు మహనీయులు పుట్టిన కులం కానీ నేడు మా కులమును కించపరుస్తూ నేడు తిపురనేని చిట్టిబాబు నటుడు ఆదిపై చేసిన వాక్యాలను ఆయన విమర్శిస్తూ ఆయనకు సంబందం లేని మా కులమును భట్రాజు, వందిమాగదులు,భట్రాజు పొగడ్తలు అని వాక్యాలు చేయడం మా మనో భావాలను బాధ కలిగించిందని ప్రొద్దుటూరు బట్రాజుల సంఘం రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎంతో కాలంగా మా భట్రాజు కులసంఘం పెద్దల విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 20-12-2022 వ తేదిన భట్రాజు పొగడ్తలు అనే పదాని నిషేదిస్తూ జీవో నెంబరు 60ని జారీచేసినారన్నారు.ఈ జీవో ఇండియన్ పీనులు కోడ్ 1860 ప్రకారం ఎవరైనా ఈ పదాని ఉపయోగిస్తే వారు శిక్షార్హులు అని జీవో ఇచ్చినపటికి ఇంకా కొంత మంది మా మనోభావాలను కించపరుస్తూ కుల దూషణ చేయడం బాదకరం కావున మా కులమును కించపరుస్తు మా మనోభావాలను దెబ్బ తీసిన సదరు త్రిపురనేని చిట్టిబాబుపై తగు చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలని వారు కోరారు .

# లోకేష్ జన్మదినం సందర్భంగా 108 టెంకాయలు కొట్టిన జగన్‌రాజు

రాజంపేట అర్బన్, జనవరి 23



ఆంజనేయస్వామి ఆలయంలో 108 టెంకాయలు కొట్టిన జగన్

ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు ప్రత్యేక పూజలు చేశారు. స్వయంగా 108 టెంకాయలు కొట్టి మొక్కు చెలి ంచుకొన్నారు. అనంతరం పార్టీ నాయకుల మధ్య భారీ కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకటనరసయ్య, టిడిపి బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి సమ్మెట శివప్రసాద్, తెలుగు యువత పట్టణ కార్యదర్శి రాము, పరశురాంనాయుడు యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ కార్యదర్శి పోలి శివ కుమార్, విన్నురెడ్డి, రమణ, శేషారెడ్డి, శివకుమార్‌రాజు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

### యస్ఐ మదుసూదన్‌రావు

ఒంటిమిట్ట, జనవరి23, ప్రభాతవార్త:

వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని యస్ఐ మదుసూదన్‌రావు తెలిపారు. సోమవారం సాయంత్రం బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా యస్ఐ మదుసూదన్‌రావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు 34 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో బాగంగా ఒంటిమిట్టలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.ప్రజలతో కలిసి ఆయన హెల్మెట్ దరించి బైక్‌ర్యాలీ నిర్వహించారు.హెల్మేట్, సీట్‌బెల్ట్ తప్పని సరిగా దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యస్‌బి కానిస్టేబుల్ సుబ్బారెడ్డి, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# అన్ని దానాల్లో అన్నదానం విశేషం

ప్రొద్దుటూరు అర్బన్,



జనవరి 23 ప్రభాతవార్త :

అన్ని దానాలలోకి అన్నదానం విశేషమైనదని టీటీడీ బోర్డు మెంబర్ మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. శ్రీ అగస్తేశ్వర ఆలయంలో సోమవారం శివోహం ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం శివోహం అన్నప్రసాద కమిటీ ఛైర్మన్ శెట్టిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అల్లుడు కూతురు లేఖజ్ , కీర్తన దంపతుల సహకారంతో నిర్వహించగా, దాదాపు 500 మంది అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు మెంబరు మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ శివోహం అన్నప్రసాద కమిటీ ఆధ్వర్యంలో ప్రతి వారం ప్రజల ఆకలి తీర్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద కమిటీ సభ్యులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశంలో కునుకు పాట్లు

### లెర్నింగ్ ఇన్ పెగ్రామ్ సమీక్ష సమావేశం

చాపాడు, జనవరి 23



ప్రభాతవార్త :

విద్యార్థి స్థాయికి అనుగుణంగా విద్యాబోధన జరగాలని సదుద్దేశంతో విద్యాశాఖ లెర్న్ ఇన్ ప్రోగ్రామ స్థానిక ఎం ఆర్ సి భవనం నందు సోమవారం నిర్వహించారు. ఇందులో ట్రైనర్ తిరుమల కొండుఏడు ప్రధాన అంశాలతో కూడిన విషయాలను మండలంలోని జిల్లా పరిషత్. అప్పర్ ప్రైమరీ పాఠశాలల సబ్జెక్టుఉపాధ్యాయులకు. ప్రధానోపాధ్యాయులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం నందు అవగాహన. తగు జాగ్రత్తలు కలిగి ఉండాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశానికి మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 27న జిల్లా యూత్ పార్లమెంట్ ఎంపికలు

### - నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ

కడప వైద్యవిభాగం, జనవరి




23, ప్రభాతవార్త:

భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ యూత్ పార్లమెంటు కార్యక్రమంలో భాగంగా యువతకు పార్లమెంటులో ప్రసంగించే అరుదైన అవకాశం కోసం జిల్లా స్థాయిలో పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న జిల్లా స్థాయి యూత్ పార్లమెంటు పోటీలు వర్చువల్ విధానంలో జరుగుతాయని జిల్లాలో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయిలో తదనంతరం జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటారన్నారు. ఇతర వివరాలకు నెహ్రూ యువ కేంద్రం యూత్ హాస్టల్ బిల్డింగ్ బాలాజీ నగర్, 9177616677 ఫోన్ నంబరును సంప్రదించాలన్నారు.

# అందుబాటులోకి ఆయుర్వేద ఉత్పత్తులు

### - డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం

కడప వైద్యవిభాగం, జనవరి 23, ప్రభాతవార్త:



ఐఎంసీ క్రౌన్ అంబాసిడర్ లక్ష్మణశర్మ కడప రాజారెడ్డి వీధిలో మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ తులసీ ఐఎంసీ ఆయుర్వేద ఉత్పత్తు షాపును డిప్యూటటీ మేయర్ ముంతాజ్ బేగం, జమాల్ వలీలు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుర్వేద మందుల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండాలని తెలిపారు. కంపెనీ ప్రతినిధి లక్ష్మణ శర్మ మాట్లాడుతూ ఆయుర్వేద ఉత్పత్తులు వాడి ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ఐఎంసీ కంపెనీ వారు మానవాళికి అవసరమయ్యే విధంగా ఉపయోగపడేటట్లు వివిధ రకాల సర్టిఫికెట్లతో మన ముందుకు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డా.మురాద్ బాషా, ఐఎంసీ డిస్ట్రిబ్యూటర్లు మహబూబ్‌బాషా, కృష్ణ కిశోర్, జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దీనేపల్లె గ్రామంలో పొద్దుతిరుగుడు పంట పరిశీలించిన మండల వ్యవసాయాధికారి



జమ్మలమడుగు, జనవరి 23, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని ధీనేపల్లె గ్రామంలో సాగు చేసిన పొద్దుతిరుగుడు పంటను సోమవారం మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పంట సశ్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రసం పీల్చే పురుగులు ఉధృతి కనిపిస్తున్నందని దీని నివారణకు జమడా క్లోపిడ్ 0.4 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే లద్దె పురుగు నివారణకు గాను ఇమామేక్టిన్ బెంజిట్ 0.4 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకట సుబ్బయ్య, రామిరెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను పరిష్కరించాక ఓటు అడుగుతానని శపథం- ఎమ్మెల్యే

రాజుపాళెం,జనవరి23,



ప్రభాతవార్త

త్రాగునీటిసమస్యను పరిష్కరించాకే మీముందుకు ఓటు అడగటానికి వస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవరోజు వైసిపి నాయకులు ముడియం గౌతంరెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅథిదిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు ఇంటంటికి వెళ్ళి ప్రజాసమస్యలను తెలుసుకుంటూ ముఖ్యమంత్రి జగనన్న అందించిన సంక్షేమ పలాలు వివరిస్తూ ఇంకా మిగిలిన సమస్యలకు స్పందిస్తూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేపథకాలు అందేలా చూడాలని అధికారులకు తెలుపుతూ ముందుకు సాగారు. ప్రధానంగా త్రాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి రాగా స్పందిస్తూ మండల పరిధిలోని టంగుటూరు,కొర్రపాడు గ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన తరువాతే ఓటు అడగటానికి మీముందకు వస్తానని ప్రజల ముంద శపథం చేశారు. చాలా మంది పక్కాఇళ్ళు, త్రాగునీటి, కరెంటు, మురుగునీరు కాలువలు,సిసి రోడ్లు వంటి సమస్యలు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.యస్‌సి కాలనిలో పూలమాలలతో,శాలువాలు కప్పి ఎమ్మెల్యేకు స్వాగతం పలికి చర్చిలోప్రత్యేక ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమంలో గోనావెంకటసుబ్బారెడ్డి, పోరెడ్డి నరశింహ్మారెడ్డి, టిటిడి మెంబర్ మారుతీప్రసాద్, రాజారామ్మోహన్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, కామిశెట్టి బాబు,వెంకటరెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, శంకర్‌రెడ్డి,జ్ఞానానంద్,జయరాముడు, యంపిడిఓ సయ్యద్‌హస్సీనా, ఏపిఓ గంగయ్య, ఇతర మండల,గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# ఏపీఎండీసీ వే బ్రిడ్జీ వద్ద లారీ బోల్తా

### - త్రుటిలో తప్పిన ప్రమాదం

ఓబులవారిపల్లె, జనవరి 23,



ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ వే బ్రిడ్జి ప్రాంతంలో త్రివేణి అర్థమూవర్ సంస్థకు చెందిన వాల్వో ట్రిప్పర్ బోల్తా పడడంతో డ్రైవర్‌కు ఎటువంటి ప్రమాదం లేదు. అలాగే కార్మికులకు తృటిలో ప్రమాదం తప్పిందని పలువురు తెలిపారు. ఈ వాహనాలకు భద్రతా లోపం మరియు వాహనాల కండీషన్ లోపం వల్లే పలుమార్లు ప్రమాదాలు జరగుతుతున్నాయని ప్రజలు అంటున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటల ఈ ప్రమాదం జరిగి ఉంటే కార్మికుల రాకపోకల వల్ల అధిక ప్రాణ నష్టం జరిగేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఏపీఎండీసీ సంస్థ పునరాలోచించి వాహనాల భద్రత విషయంలో పలుజాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని పలువురు కార్మికులు, ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ పర్యవేక్షణ కొరవడిందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పునరాలోచించి వాహనాల భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులు కోరుతున్నారు.

# భూ కబ్జాదారుల నుంచి భూములు కాపాడండి..

ఓబులవారిపల్లె, జనవరి 23,



ప్రభాతవార్త:

భూ కబ్జాదారుల నుంచి భూములు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఓబులవారిపల్లె తహసీల్దార్ పీర్‌మున్నీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.కోట, బాలిరెడ్డిపల్లె, గాదెల, పెద్దఓరంపాడు తదితర పంచాయతీల్లో భూ బకాసులు ఆక్రమించిన ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని అర్హులైన వారికి భూ పంపిణీ చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, జయరామయ్య, పందికాళ్ల మణి, పెంచలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వృద్ధుడు మృతి

కడప క్రైం, జనవరి 23, ప్రభాతవార్త:



కడప నగరంలోని టుటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో మాసాపేట సర్కిల్ వద్ద సోమవారం మధ్యాహ్నం లారీ, స్కూటీని ఢీకొనడంతో ఆర్ల రామసుబ్బయ్య'62) అనే వృద్ధుడు మృతి చెందాడు. మృతుని కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. కడప నగరం చిలకలబావి సమీపంలో షామియానా అంగడి పెట్టుకొని జీవనం సాగిస్తున్న తమ తండ్రి పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేస్తున్నట్లు కడప టుటౌన్ ఎస్సై సంజీవరాయుడు తెలిపారు.

# స్పందన అర్జీలను పరిష్కరిస్తాం..

కడప కార్పొరేషన్, జనవరి 23, ప్రభాతవార్త:

స్పందనకు వచ్చిన ప్రజా ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని కడప నగరపాలక సంస్థ కార్పొరేషన్ ఎస్ఈ రత్నాల రాజు, టీపీవో సంజీవ్ కుమార్‌లు పేర్కొన్నారు. యథావిధిగా సోమవారం నగరపాలక సంస్థలో జరిగిన స్పందన కార్యక్రమంలో నగరవాసుల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు స్వీకరించి పరిశీలించారు. మొత్తం 15 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో మేనేజర్ హిదయతుల్లా, హెల్త్ ఆఫీసర్ ప్రశాంత్, వర్ధన్, ఏసీపీ నాగేంద్ర, చంద్రమోహన్, రెవెన్యూ అధికారులు విజయభాస్కర్‌గౌడ్, కన్నయ్య, డీఈలు కరీముల్లా ఖాన్, వేణుగోపాల్, రాజేష్, నారాయణ స్వామి, ఏఈలు మణి గోపాల్‌రెడ్డి, నిరూపమ, దిల్షాద్, స్వరూప, అబ్దుల్ రావూఫ్, విశ్వకిరీటి, అంజనీ కుమార్, సూపర్‌వైజర్ గుర్రప్ప, మలేరియా అధికారి భరత్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారం కేసులో ముగ్గురు నిర్వాహకులు అరెస్ట్

కడప క్రైం, జనవరి 23, ప్రభాతవార్త:

కడప నగరంలోని తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో బిల్టప్ సర్కిల్ సమీపంలో ఓ ఇంట్లో వ్యభిచారం ఎనిర్వహిస్తున్న ముగ్గురిని సోమవారం అరెస్ట్ చేసినట్లు సీఐ ఉలసయ్య తెలిపారు. ఈ సంఘటనలో నరసింహా, రామాంజి, సుధాకర్‌లను అరెస్టు చేశారు. ఓ మహిళను హోంకు పంపించామన్నారు.

# శేష వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు

తంబళ్లపల్లె, జనవరి 23,



ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆ దేవదేవుడు శ్రీనివాసుడు సతీసమేతంగా శేష వాహనంపై ఊరేగాడు. ఈ సందర్భంగా టీటీడీ ప్రధాన అర్చకులు విశ్వనాథ్ భట్టార్ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, సూపరింటెండెంట్ చంగల్ రాయల్ సారథ్యంలో వైభవంగా నిర్వహించారు.

# శ్రీ వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

## ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు : హోమ గుండ ప్రవేశం చేసిన ఆర్యవైశ్యులు




బద్వేలు అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త :

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజు మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేకువజామునే వాసవీ అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా లహరి మెడికల్ స్టోర్ యజమాని సముద్రాల రాధాకృష్ణ మూర్తి, సతీమణి ప్రణీత కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వాసవీ అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో పంచామృతాభిషేకం కార్యక్రమాన్ని 102 మంది శాశ్వత ఉభయదాతల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలకు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం చండీ హోమం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు అగ్ని గుండ ప్రవేశం కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు భక్తి శ్రద్ధలతో జై వాసవీ, జై జై వాసవీ అంటూ అగ్ని గుండ ప్రవేశం చేశారు. అనంతరం శాశ్వత ఉభయదాతలకు ఉభయం జరిపించి విచ్చేసిన భక్తులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని విశేష సంఖ్యలో ఆర్యవైశ్యులు, భక్తాదులందరూ వేకువజాము నుండే శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు అన్నదానం సుబ్రమణ్యం మాట్లాడుతూ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారు తన భౌతిక దేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజునే వాసవీ ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. గోదావరి నది ఒడ్డున బ్రహ్మకుండ పవిత్ర స్థలంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ అగ్ని గుండంలో ప్రవేశించి ఆమె భౌతిక నివాసాన్ని విడిచి పెట్టిందన్నారు. భూమిని విడిచిపెట్టి వెళ్ళే ముందు ఆమె ఆదిపరాశక్తి దేవి అవతారం అని, మహిళల గౌరవాన్ని, ధర్మాన్ని రక్షించడానికి ఆమె వాసవీ మాత యొక్క అవతారంలో వచ్చిందన్నారు. వాసవీ మాత చేసిన ఆత్మ త్యాగం నేటికీ ఆర్యవైశ్యులు అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. స్త్రీల ఆత్మ గౌరవాన్ని నిలిపేందుకు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయారని, వైశ్యుల కీర్తిని విశ్వ వ్యాప్తంగా వ్యాపించినందుకు గాను ఆమె ఎప్పటికీ అజరామరం అయిందని, ప్రాపంచిక సుఖాలను విస్మరించిన ఆమె వైశ్యుల మనసులో ఒక విజేతగా, శాంతికి చిహ్నంగా ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. అనంతరం వాసవీ మాత ఆత్మార్పణ విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు, మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులతో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

– అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎంవిఐ శేఖర్‌రావు

బద్వేలు, జనవరి 23 ప్రభాతవార్త :



ప్రతి వాహన డ్రైవరు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రావు అన్నారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా ఎస్‌బివిఆర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించడం వలన ప్రమాదాల బారి నుండి రక్షించుకునే అవకాశం ఉంటుందన్నారు. అలా కాకుండా నిబంధనలను అతిక్రమించడం వలన ప్రమాదా లకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. అనేక రోడ్డు ప్రమాదాలు నిబంధనలు అతిక్రమించడం వలనే జరుగుతాయని వారన్నారు. అందుకే భద్రతా వారోత్సవా లలో ప్రతి డ్రైవరుకు అవగాహన కల్పిస్తూ నిబంధనల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాటిని తూచా తప్పకుండా పాటించాలని పదేపదే బస్సు డ్రైవర్ల కు, వాహనాలను నడిపే ప్రతి డ్రైవరుకు వివరించడం జరుగుతుందన్నారు. ఆర్టీసి డిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ బస్సు డ్రైవర్లకు ఎప్పటికప్పుడు నిబంధనల గురించి వివరిస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. భద్రతా వారోత్సవాలు ప్రతి డ్రైవరుకు ముఖ్యం అని, వాటి నియమాలు పాటించడం ఎంతైనా అవసరం అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల లో డ్రైవరుకు రక్షణ తప్పనిసరి అని, వాటి మీద అనేక కుటుంబాలు ఆధారపడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట రమణ, గోపవరం ఎస్ఐ చంద్రశేఖర్, రవాణా శాఖ సిబ్బంది, పోలీసు సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మాతమ్మ తల్లి విగ్రహ పున:ప్రతిష్టకు హాజరయిన చమర్తి జగన్‌రాజు

వీరబల్లి.జనవరి23 ప్రభాతవార్త



మండలంలోని మట్లి గ్రామ పంచాయతీ నందు మట్లి గంగాపురం ప్రజలు మరియు ఆలయ ధర్మకర్త రామక్రిష్ణ ఆహ్వానం మేరకు మాతమ్మ తల్లి దేవాలయ విగ్రహ పున:ప్రతిష్టకు హాజరయ్యారు. అనంతరం పూజా కార్యక్రమాలు చేసి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అంతేకాకుండా గంగాపురం గ్రామ ప్రజలు జగన్‌రాజును పూలమాలవేసి ఘనంగా సన్మానించి, ఆలయ ధర్మకర్త స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట వీరబల్లి మండల టీడీపి అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, మట్లి టీడీపి నాయకులు గుదే నాగార్జున, రాంప్రసాద్ నాయుడు, బండి రమణయ్య, నారాలోకేష్ యువజన ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు దేరంగుల అనిల్, రాపూరి శశికిరణ్, మండల టీడీపి ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, తాటిగుంటపల్లి గ్రామ అధ్యక్షుడు భాస్కర్‌రాజు, అంజి మరియు ఆ గ్రామ ప్రజలు కార్యకర్తలు ఆయన వెంట పాల్గొన్న వారిలో ఉన్నారు.

## రాష్ట్ర యువత నమ్మకం నారాలోకేష్ పైనే

-సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి.జనవరి23 ప్రభాతవార్త



రాష్ట్ర యువత నమ్మకం ఆశాజ్యోతి నారాలోకేష్‌బాబు పేనే మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. ఆయన సోమవారం గాలివీడు రోడ్‌లోనే తన పార్టీ కార్యాలయంలో తన కార్యకర్తలతో కలిసి నారాలోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 2వ తారీఖున నారాలోకేష్ బాబు తలపెట్టిన యువగళం పాద యాత్రను తన మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ నాలుగు వేల కిలోమీటర్లు జరిగే పాదయాత్రలో ప్రతి నియోజకవర్గ మండల గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలు శ్రామిక కర్షక రైతు కష్టాలను తెలుసుకుంటూ నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వంలో రాష్ట్రానికి జరిగిన నష్టాలను వివరిస్తూ రాబోవు రోజులో తేదేపా ఘన విజయం సాధించడానికి ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రారంభించే ఈ యువగళమే నారాలోకేష్ పాదయాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పదవీకాలం పొడగింపుపై ఎమ్మెల్యేకి సన్మానం

రామాపురం.జనవరి23 ప్రభాతవార్త



మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ తిరుపతి ఆంజనేయులు పదవీకాలం పొడగించినందుకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న డైరెక్టర్లు అందరినీ కొనసాగిస్తూ పదవీ కాలన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మండల కేంద్రమయిన రామాపురంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేసే పథకాలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన నాయకులుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి మాసన వెంకటరమణ, సింగిల్ విండో అధ్యక్షుడు అయోధ్యపురం పెద్దిరెడ్డి, వైఎస్సార్‌సిపి యువజన విభాగం జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు

-యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

వీరబల్లి.జనవరి23 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎం.బానుగోపాల్‌రాజు, సీనియర్ నాయకులు వై.రెడ్డెప్పరెడ్డిలు మాట్లాడుతూ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు, యువతతో మమేకమయేందుకు నారాలోకేష్ ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని, తిరిగి ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే కేవలం చంద్రబాబు, నారాలోకేష్ వల్లనే సాధ్యమవుతుందని తెలియజేశారు. యువగళం పాదయాత్రలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘీభావం తెలియజేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి, ఆంజనేయులురెడ్డి, నాగసుబ్బయ్యానాయుడు, మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, భాస్కర్‌రాజు, మండల ఉపాధ్యక్షులు దుర్గం ఆంజనేయులు, తుమ్మల రమేష్, మైనార్టీ నాయకులు సలీం, వెంకటరమణ నాయుడు, తెలుగు యువత నాయకులు రాయవెంకటరమణ, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఏపీఎస్ఎంఏ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం

కడప ఏడురోడ్లు, జనవరి 23, ప్రభాతవార్త:

స్థానిక చరిత్రాత్మక దర్గా హజరత్ సయ్యద్ షా గౌస్ శర్మద్ ఖాద్రి ఆస్థానంలో పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాజ్ బాషా ఖాద్రి ఆధ్వర్యంలో ఏపీ సున్ని మర్కజ్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సరం 2023 డైరీని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జక ఉద్దీన్ హుసేన్, డా.సుహైల్ అహ్మద్, సయ్యద్ సలావుద్దీన్, సిరాజ్ బుఖారి అగా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ విదేశాలలో భారతదేశ ఖ్యాతిని చాటిన మహనీయుడు అబ్దుల్‌కలాం

-ఆదర్శమూర్తి అబ్దుల్‌కలాం

రాయచోటి.జనవరి23 ప్రభాతవార్త



మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ఆదర్శ మూర్తి అని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని జాతీయరహదారిపై యూసుఫ్ షాఖాద్రి దర్గా సర్కిల్‌లో ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్‌కలాం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరంగానూ, విద్యావేత్తగా, అధ్యాపకుడిగా, రాష్ట్రపతిగా దేశానికి విశిష్ట సేవలు అందించిన అబ్దుల్‌కలాం జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్‌గా భారతసాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప ప్రజ్ఞాశాలి అని అన్నారు. కలలను సాకారం చేసుకోమంటూ విద్యార్థి లోకాన్ని తట్టిలేపారన్నారు. అబ్దుల్‌కలాం బాటలో విద్యార్థులు, యువత నడవాలని శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. దేశవిదేశాల్లో భారతదేశ ఖ్యాతిని చాటిన మహనీయుడు కలాం అని శ్రీకాంత్‌రెడ్డి కొనియాడారు.

## లోకేష్ యువగళంతో రాష్ట్రానికి కొత్తబాటలు

రాయచోటి టౌన్.జనవరి23 ప్రభాతవార్త



వైసిపి పాలనతో విసుగెత్తిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు యువనాయకుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబు చేపట్టబోయే యువగళం కార్యక్రమంతో మన రాష్ట్రానికి కొత్తబాటలు రానున్నాయని కువైట్ టిడిపి ఎన్నారై కోశాధికారి నరసింహనాయుడు పేర్కొన్నారు. లోకేష్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా రాయచోటి టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యువతరానికి ఈ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ది కార్యక్రమాలు చేపట్టకుండా అంధకారంలోకి నెట్టారన్నారు. ఈ క్రమంలో యువతరానికి ఉద్యోగ ఉపాధి కల్పనలు రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని, స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ది ప్రధాత చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. యువతరం మీదే భవిష్యత్తు ఆధారపడి ఉందని యువత కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాయ వెంకటేష్‌నాయుడు, తాండ్రదివాకర్ నాయుడు, శంకర్‌నాయుడు, రెడ్డెయ్య నాయుడు, లోకనాధ్‌నాయుడు, సురేష్‌నాయుడు, కృష్ణయ్య, శ్రీనివాసనాయుడు, ఆంజనేయులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన నీతి ఆయోగ్ కేంద్ర బృందం

దువ్వూరు, జనవరి 23, ప్రభాతవార్త:



దువ్వూరు పీహెచ్‌సీని అలాగే పెద్దజొన్నవరం హెల్త్ సెంటర్‌ను సోమవారం నీతి ఆయోగ్ కేంద్ర బృందం సభ్యులు డా.సుమన్ అరోరా, డా.మిశ్ర, డా.నేత్ర హజ్ర, రాష్ట్ర పరిశీలకులు డా.సుబ్రమణ్యం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వం నుంచి జరుగుతున్న పలు ప్రభుత్వ పథకాలు అడిగి తెలుసుకున్నారు. మాతా శిశుసంరక్షణ, వ్యాధినిరోధక టీకాలు, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణ, రికార్డుల పరిశీలన, బీపీ, సుగర్, క్యాన్సర్ తదితర వాటిపై రోగులతో మాట్లాడారు. ప్రజలకు ఇస్తున్న వైద్య సేవలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఆన్‌లైన్ సేవలు, 104, 108 సేవల గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం విశేష కృసి చేస్తోందని వాటిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలలో జిల్లా వవైద్యాధికారి నాగరాజు, జిల్లా ప్రోగ్రాం అధికారి శశిభూషణ్‌రెడ్డి, జిల్లా పరిపాలనాధికారి ఉమామహేశ్వర్‌కుమార్, డా.లక్ష్మీకర్, చంద్రహాసరెడ్డి, స్థానిక వైద్యులు సురేష్‌బాబు, షమీరా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంప్రద పల్వరైజింగ్ మిల్లులో ఆపరేటర్ ప్రమాదవశాత్తు మృతి

ఓబులవారిపల్లె, జనవరి 23, ప్రభాతవార్త:



మంగంపేట, బొమ్మువరం పరిధిలో ఉన్న ఎంప్రద పల్వరైజింగ్ మిల్లులో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శెట్టిపల్లె శివయ్య (40) ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వారి వివరాల మేరకు పల్వరైజింగ్ మిల్లులు విధులు నిర్వహించి ఇంటికి తిరిగి వస్తుండగా మరో సారి మిల్లును తనిఖీ చేసి పరిశీలించి వెళ్తుండగా ప్రమాదవశాత్తు మృతి కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు స్వగ్రామం చిట్వేలి మండలం కె.అగ్రహారం దళితవాడకు చెందిన శెట్టిపల్లె గంగయ్య కుమారుడు శివయ్య అని బంధువులు తెలిపారు. గతంలో కొన్ని సంవత్సరాలుగా ఎంప్రద పల్వరైజింగ్ మిల్లులో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తు ఉండేవాడని సమాచారం. మృతి కారణాలు తెలియాల్సి ఉంది. ఈ విషయంపై ఎస్సై శ్రీకాంత్‌రెడ్డికి ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

## ఘనంగా బేటి బచావో బేటీ పడావో కార్యక్రమం

చిన్నమండెం.జనవరి23 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్‌లో సోమవారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు శారద, రాణి, పవన్‌కుమారిలు మాట్లాడుతూ ఆడ బిడ్డలను కాపాడి, బాగా చదివించాలని తెలిపారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని హోమం నిర్వహించిన పంతగాని

రైల్వేకోడూరు రూరల్, జనవరి 23 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదినాన్ని పురష్కరించుకొని 108 జంటలతో 11 రకాల హోమాలను తెలుగుదేశంపార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రథసారథి, యువగలం పాదయాత్ర విజయవంతం కావాలని అందుకోసం విజయవాడ నందు బోండా ఉమా స్థలం నందు భారీఎత్తున హోమాలు నిర్వహించామని, 12 గంటలకు 40 అడుగుల, వెయ్యి కిలోల భారీ జన్మదిన కేక్‌ను కట్‌చేసి అభిమానుల మధ్య పుట్టినరోజు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇందులో తెలుగుదేశంపార్టీ అనుబంధ సంబంధాలైన రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ దంపతులు దూండీ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ఎంఎస్ రాజు, ఎస్‌సిసెల్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘు, టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు శిస్లా లోహిత్, కార్యకర్తల సంక్షేమనిధి కోఆర్డినేటర్‌తో పాటు టిడిపి అతిరథ మహారథులు పాల్గొన్నారు. అనంతరం పంతగాని నరసింహప్రసాద్ మాట్లాడుతూ దిగ్విజయంగా 400 రోజులు, 4 వేల కిలోమీటర్లు విజయవంతంగా పాదయాత్ర చేపట్టాలని, హోమాలు నిర్వహించామని, వైసిపి చేస్తున్న కుట్రలు, కుయుక్తులు పనిచేయవని, రాష్ట్రంలో తెలుగుదేశంపాలన కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును ఎన్నుకోనున్నారని పంతగాని జోష్యం పలికారు. రాష్ట్రంలో వైసిపి పాలనపై రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని ఆయన అన్నారు. అదేవిధంగా ఈనెల 25న నారా లోకేష్ కడపకు రానున్న సందర్భంలో భారీఎత్తున జన సమీకరణ చేయనున్నట్లు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు.

## ఉద్యోగ అన్వేషణలో కమ్యునికేషన్ స్కిల్స్ ముఖ్యం

-రిసోర్స్ పర్సన్ మహేష్‌బాబు

రాయచోటి.జనవరి23 ప్రభాతవార్త



ఉద్యోగ అన్వేషణలో కమ్యునికేషన్ స్కిల్స్ ఎంతో ముఖ్యమని రిసోర్స్ పర్సన్ మహేష్‌బాబు అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజనిరింగ్ కళాశాలలో సోవారం నాడు పరాక్రమ్ దివస్ సందర్భంగా నేతాజి సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకలును నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మరియు ముఖ్య అతిధిగా మోటివేషనల్ స్పీకర్, సాఫ్ట్‌స్కిల్స్ ట్రైనర్ వి.మహేష్‌బాబు, కళాశాల అధ్యాపకులు నేతాజి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతపోటీ ప్రపంచంలో కమ్యునికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్దితో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యునికేషన్ స్కిల్స్ అభివృద్ది చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. అనంతరం సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో నేతాజి పాత్ర మరువలేనిదని నేతాజి దేశభక్తి, ధైర్యసాహసాలు, పరాక్రమం ఎందరికో ఆదర్శనీయమని పేర్కొన్నారు. కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యునికేషన్ స్కిల్స్, అర్ధమెటిక్,రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకుని ఉన్నత స్థానాలు అందుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్తిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిమితి దాటి అపార్ట్‌మెంట్లు కడుతున్నవారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

– మానవ హక్కుల పరిరక్షణ బృంధం

పోరుమామిళ్ళ రూరల్, జనవరి 23ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీలో పరిమితి దాటి అపార్ట్‌మెంట్లు కడుతున్న వారిపైన చర్యలు తీసుకోవాల్సిందిగా మానవ హక్కల పరిరక్షణ బృంధం ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎలాంటి రుసుం చెల్లించకుండా విచ్చలవిడిగా పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు కడుతున్న చూస్తూ ఉన్న సంబంధిత అధికారులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి రాతపూర్వకంగా పిర్యాదు చేస్తామని తెలిపారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 23, ప్రభాతవార్త:

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో భేటీ పడావో బేటీ బచావోపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. చిన్న వయసులో వివాహాలు చేస్తే కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరప్రసాద్, సూపర్‌వైజర్లు అరుణకుమారి తులసమ్మ, దాది చెల్లమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో ఉచిత వైద్య శిబిరం

తంబళ్లపల్లె, జనవరి 23, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లెలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో మెడికల్ ఆఫీసర్ నిరంజన్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు, చిన్నారులు హాజరవుతారని వారిలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా అక్కడికక్కడే వైద్య సేవలు అందిస్తున్నారు. నేడు 4వ కరోనా ప్రభావం ఉన్నందున ముందస్తుగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి ఆలయ ప్రాంగణంలో గుంపులు గుంపులుగా లేకుండా సమదూరం పాటించాలని వారికి వైద్య సిబ్బంది సలహాలు, సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఏఎన్ఎంల ప్రమీల, అలీమా, తులసి, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలన సమాజం యొక్క బాధ్యత

రాయచోటి, జనవరి 23 ప్రభాతవార్త :



జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రాయచోటి ప్రాజెక్ట్ పరిధిలోని రాయచోటి మండలం నందు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్యవివాహాల నిర్మూలన సమాజం యొక్క బాధ్యత అనే అంశముపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలలోపు వయస్సులోపు బాలికలకు వివాహము జరిగితే కఠిన చర్యలు ఉంటాయని చట్టములో పొందుపరిచారని అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబరు 1098కు సమాచారం తెలుపవచ్చునని మరియు తల్లులకు పిల్లల పట్ల వారి యొక్క బాధ్యను అమ్మయిలకు ఏవిధంగా సలహాలు సూచనలు ఇస్తామో అబ్బాయిలకు కూడా అదే సలహాలు, సూచనలు ఇవ్వాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్‌వైజర్లు సుగుణ, శివసుబ్బమ్మ, లక్షుమ్మ మరియు అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

బద్వేలు అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మకు మరో 2 సంవత్సరాల పాటు పదవీ కాలం పొడిగించడం పట్ల సోమవారం సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మ, గిద్దలూరు ఎన్నికల అబ్జర్వర్ ఆధ్వర్యంలో 6వ వార్డులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలతో పాటు బీసీలను గుర్తించి సముచిత స్థానం కలి ్పంచడం ఎంతో సంతోషకరం అన్నారు. బీసీలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటారన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రామిరెడ్డి, మున్సిపల్ వైస చైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ, యద్దారెడ్డి, అనిల్ కుమార్ రాజు, చెవుల వెంకటే శ్వర్లు, సరిటాల మౌలాలి, తోటా నాగేశ్వరరావు, రూపరాంపేట శివాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ మడకల రఘురామిరెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులను శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు, వైసీపీ

## అభ్యసన అభివృద్ధి కార్యక్రమ అమలుపై శిక్షణ

చిట్వేలి, జనవరి 23 ప్రభాతవార్త



చిట్వేలి మండల ప్రాథమిక పాఠశాల నందు అభ్యసనా అభివృద్ది కార్యక్రమం అమలుపై మండలంలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, తెలుగు, ఆంగ్ల ఉపాధ్యాయులకు సోమ వారం శిక్షణను జిల్లా రిసోర్స్ పర్సన్ పసుపుల రాజ శేఖర్ ఇవ్వడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు తెలిపారు. మహేశ్వరరావు మాట్లాడుతూ అభ్యసన అభివృద్ది కార్యక్రమం అన్ని పాఠశాలల్లో ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అమలయ్యేలా కృషి చేయాలన్నారు. పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ ఉదయం మండల విద్యాశాఖ అధికారికి, ప్రధానోపాధ్యాయులకు శిక్షణలో భాగంగా ఎలా పర్యవేక్షిం చాలనే విషయాలపై మధ్యాహ్నం తెలుగు, ఆంగ్ల ఉపాధ్యాయులకు అభ్యసనా కార్యక్రమ అమలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా 6, 7, 8 తరగతిలోని పిల్లలందరూ తెలుగు, ఆంగ్లంలో మౌళిక సామర్థ్యాలైనా మాట్లాడడం, చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటి నైపుణ్యాలను పెంపొందించేలా తల్లిదండ్రుల కమ్యూనిటీ భాగస్వామ్యంతో పిల్లల ప్రగతికి తోడ్పడాలన్నారు. మండల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

చిట్వేలి, జనవరి 23 ప్రభాతవార్త



ఆర్యవైశ్యులు ఆరాధ్య దైవంగా పిలవబడే శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని సోమవారం చిట్వేలి అమ్మ వారిశాలలో ఘనంగా నిర్వ హించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, ప్రవచనాలు, హోమాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. తిరునామల నాగరపుశెట్టి కుమారుడు సునీల్ కుటుంబ సభ్యులు అమ్మవారికి 60 వేలు విలువ చేసే ముత్యాల చీరను సమర్పించారు. ఆలయ పెద్దలు కామిశెట్టి సుబ్రమణ్యం, కోట సుధాకర్, ఆళ్లపాక రాజు, కామిశెట్టి సుమన్ తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు, మధ్యాహ్న భోజన సదుపాయం సమకూర్చారు.

## రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా యనమల సుధాకర్ నియామకం

పోరుమామిళ్ళ రూరల్, జనవరి 23ప్రభాతవార్త:

విజయవాడ పట్టణం లో బాలోత్సవ భవన్‌లో సోమవారం రాష్ట్ర వ్యాప్త సర్పంచ్‌ల అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వ హించడం జరిగింది. రౌ ండ్‌టేబుల్ సమావేశం అనంతరం రాష్ట్ర సర్పంచ్‌ల సం ఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా యనమల సుధాకర్‌ను నియమిస్తూ నియామక ప త్రాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ ముత్యాలరావులు నియామక పత్రాన్ని అందజేశారు.

## గుర్తుతెలియని వ్యక్తులచే ద్విచక్ర వాహనాల కాల్చివేత

రాయచోటి.జనవరి23 ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులచే రాత్రి ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలకు నిప్పు పెడుతుండగంలో కాలి బూడిద అవుతున్నాయి. ఆదివారం రాత్రి కొత్తపేట రామాపురం, సరస్వతి వీధిలో శివశం కర్‌కు చెందిన ద్విచక్ర వాహనం ఇంటి ముందు పార్కింగ్ చేసి ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో రాత్రి 1:30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టి పరారయ్యారు. ఇంట్లో నుంచి బయటకి వచ్చి మంటలు ఆర్పడానికి ప్రయత్నించినా అప్పటికే కాలిబూడిదయిపోయి ఫలితం లేకపోయింది. అలాగే ఐదు రోజులు కిందట మెయిన్ రాజు స్కూల్ ప్రక్కన ఒక ద్విచక్ర వాహనాన్ని నిప్పు పెట్టడంతో కాలిబూడిదయింది. రాయచోటి పట్టణంలో ఇరుకైన రోడ్లు కావడంతో ఇళ్ల దగ్గర సిసి కేమెరాలు లేని ప్రదేశాలను ఎంచుకుని దుండగు లు ఈ ఘాతకానికి పాల్పడుతున్నారు. దీంతో యజమానులు హడలిపోతు న్నారు. రాత్రిళ్ల పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని అదనపు పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పట్టణంలో సిసి కేమెరాలు ఏర్పా టు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కాలిన ద్విచక్ర వాహనాలను పట్ట ణ పోలీస్‌లు పరిశీలించి ఆ మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.